780) ఆహిరి

ప|| విరహంబు వేడాయ విరుల మొన వాడాయ | తరువాతిపనుల కిటు తడవేల ఇకను ||

చ|| పిలువరే నాయకుని ప్రేమంపు చెలిమిమీద | నలదరే శ్రీగంధ మందాకాను |

**************************************************************************************************



**************************************************************************************************

నిలువరే కొంతవడి నిండురొద లిటు మాని | కలికిమై చెమరించె గంద మిక బనులు ||

చ|| చెరుగరే తురుములో జెదరిజారిన నెరులు | కరగెనే చెలినుదుటి కస్తూరి బొట్టు |

మరుపరే కప్పురము మగువదప్పులు దీర | నెరపుదము నేరుపులు నిమిషంబుమీద ||

చ|| అంపరే యెదురుగా నతనికి కానుకలు | చెంపలను పన్నీరు చిలుకగదరే |

యింపులను శ్రీవేంకటేశు డిదె వచ్చి సతి | సొంపులను గూడె నిక సొలయ నేమిటికే ||